మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పిల్లల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టవా..

- విద్యార్థుల ఆత్మహత్యలపై డీకే అరుణ తీవ్ర ఆవేదన
- పూర్తి విచారణ చేపట్టాలని ఎస్పీకి ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరులో రెండ్రోజుల్లోనే ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడంపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న షాద్‌నగర్‌లో పాఠశాలపై నుంచి నీరజ్ అనే విద్యార్థి దూకడం మరువక ముందే నిన్న బాలానగర్ గురుకులంలో పదో తరగతి విద్యార్థి ఉరేసుకొని చనిపోవడం తననకు మరిత కలిచివేసిందన్నారు. బాలానగర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆరాధ్య ఆత్మహత్యపై ఎంపీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వరుస ఘటనలు ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ జానకితో ఫోన్లో మాట్లాడి విద్యార్థుల సుసైడ్స్, వివరాలపై వివరాలు సేకరించారు. అసలు ప్రభుత్వ వసతి గృహాలలో ఏం జరుగుతోందని, స్టూడెంట్స్ ఆత్మహత్యలకు గల కారణాలు నిగ్గుతేలేలా సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల మరణాలు ఈ ప్రభుత్వానికి పట్టవా..? అంటూ ఫైర్ అయ్యారు. సరైన నిఘా, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అసమర్థత పాలనలో హాస్టలల్లో మృత్యు ఘోష ఏర్పడిందని ఆరోపించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అతివేగంతో అనర్థాలే..

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

ప్రమాద భరిత ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎస్పీ

మక్తల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : వాహనాలను అతివేగంతో నడిపితే చివరికి అనర్థాలే మిగులుతాయని, వాహనదారులు తప్పనిసరి గా రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాల ని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. మక్తల్ మండ లంలోని జక్లేర్ స్టేజి నుంచి మక్తల్ పట్టణం వరకు గురు వారం 167వ జాతీయ రహ దారిపై రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న పలు ప్రాంతాలను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. 167 వ జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో తరచుగా ప్రమాదాలు సంభవిస్తూ పదుల సంఖ్యలో ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలను తీసుకుంటా మన్నారు. జాతీయ రహదారి పొడవునా అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే 80కి.మీ.వేగం కంటే ఎక్కువ వేగంతో వాహ నాలను నడిపితే స్పీడ్ గన్ల ద్వారా ఆయా వాహనాలకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట మక్తల్ సీఐ జి. చంద్రశేఖర్, ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి, ఆర్‌అండ్‌బి ఏఈ అభిషేక్ రెడ్డి, రోడ్ కాంట్రాక్టర్ మధువర్మ తదితరులు ఉన్నారు.

పిల్లల భద్రత, పోషణ, ఆరోగ్యం విద్యాభివృద్ధికి

నిరంతర కృషి చేయాలి : జిల్లా కలెక్టర్

మహిళా సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భద్రత, పోషణ, ఆరోగ్య, విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్య శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలను బలోపేతం చేయ డం ద్వారా పిల్లల సమస్యలను సమర్థంగా పరిష్కరించవచ్చని అన్నారు. బాల్య వివాహాల నిరోధం అత్యంత ముఖ్యమని, 18 సంవత్సరాలు నిండే వరకు ఆడపి ల్లలు, 21 సంవత్సరాలు నిండే వరకు మగపిల్లలు వివాహం చేసుకోవద్దనే అవగా హన తల్లిదండ్రులకు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గట్టు, కె.టి.దొడ్డి మండలాల్లో ఈ అవగాహన కార్యక్రమాలను మరింత బలపర్చాలని ఆదేశించారు. 15 నుండి 18 ఏళ్ల వయస్సు కీలకమైన దశ కావడంతో, ఈ దశలో పోషకా హారం, ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు. 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు మధ్యలో విద్యాభ్యాసం మానేసిన విద్యార్థులు తిరిగి పాఠశాలలు, కళాశాలలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత (అనీమియా) నివారణ కోసం గ్రామీణ స్థాయిలో రక్తపరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు సరైన పోషణ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ మహిళా సం ఘాలు ప్రభుత్వ అనుకూల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. యూనిఫామ్ కుట్టడం వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలను ఉపయోగిం చుకోవాలని, గ్రామ స్థాయిలో సక్రమంగా పని చేయాలని, ఉత్సాహంతో చురు కుగా పాల్గొని సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, యూనిసెఫ్ స్టేట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ఏపీడి నరసింహులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, సహాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, సంఘాల సభ్యులు

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

పేదల తిరుపతి..

మన్యంకొండ

- నేటి నుంచి మార్చి 16 వరకు బ్రహ్మోత్సవాలు
- ఫిబ్రవరి 12,13న గరుడవాహన సేవ,రథోత్సవం
- మార్చి 14న అమ్మవారి తిరుకల్యాణోత్సవం
- ఏర్పాట్లు పూర్తి చేసి అధికార యంత్రాంగం
- సమీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే యెన్నం
- ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే అవకాశం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: పేదల తిరుపతి తెలంగాణ తిరుపతి గా భావించే మన్యంకొండ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి పాలమూరుతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా కర్ణా టక,మహారాష్ట్ర నుంచి వేలాదిగా భక్తులు వచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిఅమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. నేటి (ఫిబ్రవరి 7) నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పలుమార్లు సమీక్షించి భక్తులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. ఉత్సవాలకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే సీఎం రేవం త్‌రెడ్డికి ఆహ్వానం పలికారు. సీఎం కూడా బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారికి దర్శించుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నది.

ఆలయ చరిత్ర..

మన్యంకొండ ఆలయానికి వేల యేండ్ల చరిత్ర ఉన్నది. మహబూబ్‌నగర్ పట్టణానికి 17 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒక పుణ్యక్షేత్రం. పేద ల తిరుపతిగా పేరొందింది. మహబూబ్ నగర్ నుంచి రాయచూరు వెళ్ళు అంతర్రాష్ట్ర రహదా రి మార్గం నుండి 4కిమీ లోపలికి ఉంది. ఇక్క డ మహబూబ్‌నగర్‌జిల్లాలోనే ఒక పుణ్యక్షేత్ర మైన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఉంది. పాలమూరు తిరుపతిగా బాసిల్లుచున్న మన్యం కొండ లక్షీ మ్మ వెంకటేశ్వరస్వామి వారికి ఏటా బ్రహ్మోత్సవాలు కూడా నిర్వహిస్తారు. ఎత్తయి న కొండపై, ప్రశాంత వాతావరణంలో స్వామి వారు కొలువై ఉన్నాడు. మన్యంకొండ అనగా మునులు తపస్సు చేసుకునే కొండ అని అర్థం, వందల సంవత్సరాల క్రితం ఇక్కడ ము నులు తపస్సి చేసినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ దేవస్థానం తెలంగా ణ దేవాదాయ శాఖ అధీనంలో ఉంది.

పేదల తిరుపతి..

మన్యంకొండ దేవస్థానానం రెండవ తిరుపతిగా పేరుగాంచింది. తీరితే తిరుపతి, తీరకుంటే మ న్యంకొండ అన్నట్లుగా పాలమూరు పేదలు దూ రాన ఉన్న తిరుపతికి వెళ్ళలేనివారు, తీరికలేని వారు ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాల సమయంలో గుట్టపైకి బస్సు లు వెళ్తాయి. మామూలు రోజులలో రాయచూ రు ప్రధాన రహదారిపై దిగి అక్కడి నుంచి ప్ర వేటువాహనాలను ఆశ్రయించవలసి ఉంటుంది. ఇటీవల కొండపైకి వెళ్ళడానికి ఉన్న ఘాట్‌రో డ్డును డబుల్ రోడ్డుగా మలిచారు.

ఉత్సవ కార్యక్రమాలు

- ఫిబ్రవరి 12,13న గరుడ వాహన సేవ, రథోత్సవం
- ఫిబ్రవరి 26 మహా శివరాత్రి,మార్చి 14న శ్రీ అమ్మ వారి తిరు కళ్యాణోత్సవం, గరుడ వాహన సేవ,విమాన రథోత్సవం

ఏర్పాట్లపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష..

నెల రోజులకు పైగా జరిగే మన్యంకొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ విజయేంద్రబోయి సమీక్షించారు. అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి ఎక్కడ ఎలాంటి ఇబ్బదులు రానీయకుండా చూడాలని ఆయా కమిటీలకు సూచించారు. మన్యంకొండ ఆలయం వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. శానిటేషన్, బస్సులు, విద్యుత్, పార్కింగ్, టాయిలెట్స్, వసతులు ఇతర ఏర్పాట్లపై కమిటీలు ఏర్పాటు చేసి బాధ్యతగా చేయాలని ఆదేశించారు. రెండు రోజుల కింద స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగిన పేదల తిరుపతిగా పేరు గాంచిన మన్యంకొండ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. అదేరోజు ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టర్‌ను మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి విడుదల చేశారు. ఇదిలా ఉండగా మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యే అవకాశం ఉన్నందునా అధికారులు ప్రజాప్రతినిధులు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవలే మన్యంకొండ ఆలయం వద్ద అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం హాజరైన సంగతి తెలిసిందే.

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు..

- కలెక్టర్ విజయేంద్ర బోయి..
- మన్యంకొండ బ్రహ్మోత్సవాలపై సమీక్ష.. ఆలయ పరిసరాలు పరిశీలన

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: నేటి (ఫిబ్రవరి 7) నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంక టేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై గురువారం మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అధికారులతో సమా వేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత సమావేశంలో బ్రహ్మోత్సవాలకు ఆయా శాఖలు ద్వారా చేసిన ఏర్పాట్లను ఆమె సమీక్షిం చారు. ముఖ్యమైన రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలని అన్నారు. బ్రహ్మోత్సవాలు ముఖ్యమైన రోజులు ఫిబ్రవరి 12 రాత్రి,13 న స్వామి వారి గరుడ వాహన సేవ,రథోత్సవం సందర్భంగా కొండ పైకి ఫిట్నెస్ ఉన్న మినీ బస్సులు నిరంతరంగా నడపాలని ఆర్.టి.సి అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ తరఫున కొండపైన, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు, డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలని, 5 కిలోమీటర్ల పరిధిలో మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, .శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య తలచకుండా చూడాలని డిపిఓను ఆదేశించారు. దేవాలయం వద్ద ఏర్పాటు చేసే దుకాణాలలో అమ్మే తిను బండారాలు,ఆహార పదార్థాలు ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 50 టాయిలెట్ లకు గాను పార్కింగ్ ఇతర ప్రదేశాలలో మొబైల్ టాయిలెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్రత కమిటీ, ఫెస్టివల్ కమిటీ, వాటర్ ,శానిటేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ , వంటి కమిటీలను ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

వరి ధాన్యం పక్కదారి పట్టించే

మిల్లర్లపై ఉక్కుపాదం మోపాలి

- యాసంగి సీజన్ లో వచ్చే వరి ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్ర భుత్వం ఇచ్చిన వరి ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని అధికారులు ఎవరైనా మిలర్లతో కుమ్మక్కై అక్రమాలకు పా ల్పడితే కఠినచర్యలు తపవన్న రాష్ట్రపౌర సర ఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహా న్ గురువారం మధ్యాహ్నం యాసంగి పంటల దిగుబడి అంచనా కొనుగోలు, సి.యం.ఆర్ ధాన్యంపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినంద నలు తెలిపారు. యాసంగి సీజన్ లో సైతం వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజావుగా పూర్తి చేయవచ్చన్నారు. ఖరీఫ్ సీజన్‌లో మార్కెటింగ్‌శాఖ ద్వారా కొను గోలు కేంద్రాలకు ఇచ్చిన టార్పలిన్‌లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితం గా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్లను ముందుగానే పిలి పించి ఒక సమావేశం నిర్వహించాలని, వరి కోతలు చేసేటప్పుడు 1820 ఆర్.పియంతో కోతలు చేయాలని,తద్వారాతాలు,చెత్తలేకుం డా నాణ్యమైన గింజలను పొందవచ్చన్నా రు. అదేవిధంగా అధికారులు తరుచుగా మిల్లు లను తనిఖీ చేయాలని, ఖరీఫ్‌లో ఇచ్చిన ధా న్యం నిల్వలు తక్కువ ఉంటే మాత్రం మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, అలా జరగని పక్షం లో అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వన పర్తి జిల్లాలో యాసంగి సీజన్‌లో 1.40 లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగుతుందని, దాదాపు 3.78లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడాని కి అవకాశం ఉందన్నారు. వచ్చిన ధా న్యం మొత్తం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలి పారు. జిల్లాలో సి.యం.ఆర్ ధాన్యం ఇవ్వని డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటికే చర్యలు తీసుకోవ డం జరిగిందని, మిల్లర్లకు సహకరించిన సి బ్బందిపై సైతం చర్యలు తీసుకోవడం జరిగిం దని తెలిపారు. తరచుగా మిల్లులను తనిఖీ చేసి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.యం జగన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

- మండల కేంద్రంలోని జనరల్ బాలికల గురుకుల పాఠశాలలో ఘటన
- బాలిక ఆత్మహత్యకు పాఠశాల ఉపాధ్యాయులే కారణమని పాఠశాల ఎదుట ధర్నా
- సంఘటన స్థలానికి చేరుకున్న కలెక్టర్ విజయేందిరబోయి
- రూ.50 వేల ఆర్థికసాయమందించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

బాలిక (ఫైల్)

బాలానగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బాలానగర్ మండల కేంద్రంలోని జన రల్ బాలికల గురుకుల పాఠశాలలో గురువా రం ఉదయం జరిగింది. పదవ తరగతి చదువు తున్న విద్యార్థిని ఆరాధ్య (15) విద్యార్థులంద రూ ప్రార్థన కొరకు సిద్ధమవుతున్న సందర్భం లో,ఎవరు లేని సమయం చూసి ఏడవ తరగతిలో చీరతో ఉరివేసుకోగా, తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పం దించిన ఉపాధ్యాయులు విద్యార్థిని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా నికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం షాద్ నగర్ తరలించగా.. అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. బాలిక స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్, రజిత కూతురు. ఈ సంఘటన తెలు సుకున్న బాలిక తల్లిదండ్రులు,బంధువులు,విద్యార్థి సంఘాల నాయకులు బాలిక ఆత్మహత్యకు పాఠశాల ఉపాధ్యాయులే కారణమని పాఠశాలఎదుట ధర్నా చేపట్టారు.పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయ -మిగతా2లో..

తిరుమలాపూర్‌లో దారుణ హత్య..

సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ వెంకటేశ్వర్లు

హత్యకు గురైన అలీఖాన్

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కూతుర్ని వేధి స్తున్న వ్యక్తిని పట్టపగలు దారుణ హత్య చేసిన సంఘ టన గురువారం మధ్యాహ్నం కొకుంట్ల మండలం తిరు మలపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. డిఎస్పి వెంకటే శ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందికొట్కూరు ప్రాంతానికి చెందిన షేక్ అబ్దుల్ రెహ మాన్ కొకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. నందికొట్కూరు ప్రాంతానికి చెం దిన అలీఖాన్(33) అనేవ్యక్తి తన కూతురును వేధిస్తు న్నాడని గురువారం అలీఖాన్ తిరుమలాపూర్ గ్రామాని కి వచ్చి షేక్ అబ్దుల్ రెహమాన్‌ని ఇంటి పరిసరాలలో తిరుగుతుండగా ఆవేశానికి గురైన షేక్ అబ్దుల్ రెహమా న్ మధ్యాహ్నం రెండు మూడు గంటల ప్రాంతంలో అలీఖాన్ తలపై రాడుతో బలంగా దాడి చేయడంతో కింద పడిపోయాడు. మరల బండరాయితో బలంగా తలపై వేయడంతో అలీ ఖాన్ చిద్రం కావడంతో అక్కడ కక్కడే మృతి చెందాడు.స్థానిక ఎస్సై ఆర్.శేఖర్ సంఘ టన తెలియగానే గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ తరలించి మృతుని బంధు వులకు సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. మృ తుని బంధువులు రాగానే పూర్తి వివరాలు తెలుస్తాయని ఈ హత్య సంఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డిఎస్పి తెలి పారు. గ్రా మంలో ఎ లాంటి సం ఘటనలు జరగకుండా పోలీసులను పహారా ఏర్పాటు చేశారు.

హెల్మెట్ ఉంటే బతికేవారేమో..

- ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టిన బైక్
- తలకు బలమైన గాయాలవడంతో ఇద్దరు యువకుల మృత్యువాత
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన

4

శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్టకు విరాళం

కొత్తకోట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ కేంద్రంలో విద్యను అందిస్తున్న నివేదిత విద్యా సంస్థల యాజమాన్యం దైవభక్తితో కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కొరకు 1,05,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయ ప్రతిష్టకు సహకారం అందించిన యాజమాన్యాన్ని ఆలయ కమిటీ సభ్యులు ముందుగా శాలువాతో వారిని సత్కరించారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపిన నివేదిత విద్యాసంస్థలు మరెన్నో నెలకొల్పాలని వారికి ఆ శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తిమ్మన్న యాదవ్, సత్యం యాదవ్, హన్మంత్ యాదవ్, పెంటన్న యాదవ్, శంకర్ యాదవ్, మోహన్ యాదవ్, తిమ్మన్న యాదవ్, బాలకొండయ్య, సాయిలు యాదవ్, రాములు యాదవ్, శివన్న యాదవ్, నివేదిత యాజమాన్యం ఆకుల వెంకటయ్య, వెంకటయ్య గౌడ్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న నివేదిత యాజమాన్యం

ఆడబిడ్డ పెళ్లికి ఆపన్నహస్తం

బిజినేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఆడబిడ్డల పెళ్లిళ్లు చేసేందుకు ఆర్థిక స్థోమత కల్పించేలా ఆ కుటుంబాలకు అండగా నిలుస్తుంది. నంది వడ్డేమాన్ మత్స్య పారిశ్రామిక మహిళా సొసైటీ, సభ్యురాలు ఈర్ల అలివేల కూతురు వివాహానికి రూ.5116 చెక్కు అందించి ఆపన్న హస్తంగా నిలిచారు. మహిళ మత్స్య పారిశ్రామిక సొసైటీలో ఉన్న సభ్యులకు ఈ ఏడాది నుండి ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించినట్లు జిల్లా డైరెక్టర్ బి. మంజుల తెలిపారు. అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ తోడ్పాటు అందించేలా సొసైటీ సభ్యులు తీర్మానం చేసినట్లు వివరించారు. చెక్కు అందించిన వారిలో వేమ వెంకట్ రాములు, ఆకుల సుమతి, ఇర్ల అలివేల, కావాలి బాలయ్య, గుల్ల రమేష్, గుల్ల సత్యనారాయణ, ప్యాట బాలయ్య, గుళ్ల బాలరాజ్, ఆకుల గిరిబాబు, కోట్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న డికె.స్నిగ్ధారెడ్డి

గద్వాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : గద్వాల్ నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్పోటే, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు క్రిష్ణ వేణి, బిజెపి సీనియర్ నాయకులు హనుమంతరాయ, రాజేష్ అయ్యా, ధరూర్ కిష్టన్న, రఘు గౌడ్, కృష్ణం రాజు ,ఢిల్లీ వాలా క్రిష్ణ, తరుణ్ ,బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న డీకే అరుణ స్నిగ్ధ రెడ్డి

గ్రామపంచాయతీ కారోబార్ వర్కర్‌కు సన్మానం

ధన్వాడ,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ధన్వాడ మండలం యన్మోనిపల్లి గ్రామపంచాయతీ కరోబార్ డి.వెంకట్ రాములును సన్మానం బిఆర్ఎస్ పార్టీ నుండి కారాబర్ డి. వెంకట్ రాములును సన్మానించడం జరిగింది. అదేవిధంగా రూ. 2000 మర్యాద పూర్వకంగా డి. సుధీర్ కుమార్‌రావు ఇవ్వడం జరిగింది. డి.వెంకట్ రాములు గ్రామంలో విధులు సక్రమంగా నిర్వహిస్తూ రోజు గ్రామంలోని వీధులను శుభ్రం చేస్తూ రోజు మంచి నీటి ట్యాంకును శుభ్రంగా చేస్తూ టైం ప్రకారం మిషన్ భగీరథ నీటిని విడిస్తూ రోజు ఆయన చేసే పనిని గ్రామం వాట్స్‌అప్ గ్రూప్లో ఫోటోలు పెడుతూ గ్రామ ప్రజల మనసులో మంచి పేరును సంపాదించుకున్నాడు డి. వెంకట్ రాములును అభినందిస్తూ బిఆర్ఎస్ పార్టీ నుండి గున్ముక్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు డి.సుధీర్ కుమార్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌని శ్రీనివాస్, మాజీ ఆదర్శ రైతు జి.నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కె. రాములు, మాజీ వార్డ్ నెంబర్ గౌని చంద్రకాంత్, కె.అశోక్. ఎం రవికుమార్, ఎం.రాములు కె. రవి తదితరులు పాల్గొని డి. వెంకట్ రాములును అభినందించారు.

ముగిసిన వెంకన్న బ్రహ్మోత్సవాలు

బిజినేపల్లి,జనవరి 6 ప్రభాతవార్త: పాలెం శ్రీ అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం పరిసమాప్తి పలికారు. ఉదయం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్యపూర్ణాహుతి హోమం నిర్వహించారు. సప్తావరణములు, శేషవాహనసేవ పై స్వామివారిని ఊరేగించి దేవతావిసర్జన, ద్వాదశారాధనలు, చక్రస్నానం, పండిత సన్మానంతో ఉత్సవ పరిసమాప్తి పలికారు. భక్తి కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి,ఈవో చిలుకూరు రంగారావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, గాడి సురేందర్, సూర్యకళ, అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి ఆలయ కమిటి మాజీ సభ్యులు సొప్పరి బాలస్వామి, గంధం వెంకటేశ్వర్లు, గాడి సురేందర్, సిబ్బంది శివకుమార్, బాబయ్య, వలంటీర్లు, కొంకలి మధు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మానోన్మాన శాన్తిహోమము

బిజినపల్లి, ఫిబ్రవరి 6 ప్రభతవార్త: నంది వడ్డేమాన్ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి దివ్యాలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం మానోన్మాన శాన్తిహోమము, పఞ్చగవ్యాధివాసము హోమము భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ద్వారతోరణ ధ్వజకుంభారాధన, ప్రాతరారాధన, అర్చన, సేవాకాలం, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠా, వేదాది, పారాయణములు, మూలమంత్ర హోమం, ఖిమానోన్మాన శాన్తిహోమముఖి, నివేదన, పూర్ణాహుతి, శాత్తుమొఱ, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం వేళ ద్వారతోరణ, ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన, వ్యాధివాసముఖి, హోమం నివేదన, పూర్ణాహుతి, బలిప్రదానము, శాత్తుమొఱ, తీర్థ ప్రసాద వినియోగం వంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. నల్గొండ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

వేసవికాలంలో తాగునీటిపై చర్యలు

కొత్తకోట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కొత్తకోట మండలంలోని ముమ్మళ్లపల్లి, పామపురం, రామకృష్ణపురం, అప్పరాల గ్రామాలలో గురువారం తాగునీటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులతో కలిసి వాటర్ ట్యాంకులను పరిశీలన చేశారు. గ్రామ పంచాయతిలో మండల్ స్థాయి టీమ్ డిప్యూటీ ఈఈ, ఎంపీఓ, మిషన్ భగీరథ ఏఈ కలిసి ఓహెచ్ ఎస్ఆర్ క్లినింగ్, ఓపెన్ వెల్స్, హ్యాండ్ పంప్స్, మిషన్ భగీరత పైప్లైన్స్, తదితర మంచినీటి సమస్య పై ఆయా గ్రామాల్లో ప్రజలను తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ సుదర్శన్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడ కూడా నీటిని వృధా చేయకుండా వృధాగా పోయే నీటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా చిన్నపాటి మరమ్మత్తులు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యవంతమైన భోజనం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నివారిద్దాం

జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కె.పుష్పలత

జడ్చర్ల,ఫిబ్రవరి6 ప్రభాతవార్త: పిల్లల ఎదుగుదలకు అడ్డుపడే నులిపురుగులను 100 నియంత్రించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పేర్కొన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జడ్చర్ల పిహెచ్‌సి వైద్యులు డా.సునీల్, డా.మనుప్రియ, ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణపై చర్చించారు. పిల్లల ఎదుగుదల పైన నులిపురుగుల ప్రభావం వాటి నివారణ పైన మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో చర్చించారు. 119 సంవత్సరాల మధ్య వయసు గల అన్ని ప్రీ స్కూల్, పాఠశాల వయసు గల పిల్లలలో ఆరోగ్య పోషక స్థితి, విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జీవన నాణ్యత మెరుగుపరచడానికి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా నులిపురుగుల నిర్మూలన చేయడమే లక్ష్యంగా ఈనెల10న జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్, నాయకులు కోనేటి నరసింహులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్పర్సన్ పుష్పలత

భీమా పథకాలు ప్రతి బ్యాంకు ఖాతాదారునికి

అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పాలసీలను ప్రతి ఖాతాదారునికి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకాలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కానీ ప్రయోజనాలు చాలా గొప్పగా ఉన్నాయని తెలిపారు. జీవన్ జ్యోతి భీమా కొరకు సంవత్సరానికి రూ. 430 సురక్ష యోజనకు కేవలం 20 రూపాయలు కట్టాల్సి ఉంటుందన్నారు. వినియోగదారుడు మరణిస్తే భీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజన పొందుతారని తెలిపారు. భీమాల పై ప్రజలకు అవగాహన లేదని అందువల్ల వినియోగదారులు బ్యాంకుకు వచ్చినప్పుడు లేదా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భీమా పాలసీలు చేయించాలని సూచించారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు తప్పకుండా భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ భీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ భీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుకు ఈ భీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే మహిళలకు ప్రతి ఒక్కరికి కేంద్ర భీమా పథకాలు వర్తింపచేయాలని డి ఆర్ డి ఓ కు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, రైతులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో ప్రతి వర్గానికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన ద్వారా 35 శాతం సబ్సిడీ తో రుణాలు ఇస్తుందని, స్వయం ఉపాధి కొరకు ముందుకు వచ్చే వారందరికీ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యోజన కింద రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సబ్సిడీ పథకాల పై అవగాహన ఉండదని, బ్యాంకు కు వచ్చే వారికి వివిధ రకాలైన సబ్సిడీ రుణాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి వెరిఫికేషన్ పూర్తయి, బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 927 దరఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 201819 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయి, ఇంకా పెండింగ్ లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. ఆయా రుణాలు వేగంగా గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80 శాతం రాయితీపై ప్రభుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొరేషన్) రుణాలు కేటాయిస్తుందని, అందులోభాగంగా జిల్లాలో ఇంకా పెండింగ్ లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని గిరిజన శాఖ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధాన్య రంగాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇటుకకు డిమాండ్ ఉందని, దీనికి సంబంధించి జిల్లాలో కొరత ఏర్పడిందని ఎవరైనా ఇటుక తయారి యూనిట్లు పెట్టేవారు ఉంటే పీఎం ఈజీపీ కింద వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, ఏఎల్డీఎం సాయి, ఇండస్ట్రీస్ జీఎం, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాబార్డు పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

భవిష్యత్తు నిర్మాణం కోసం నిరంతరం కష్టపడి చదవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య : కళాశాల అధ్యాపకులు

పెబ్బేరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు జిల్లా ఉన్నత పాఠశాల వై శాఖాపూర్ గ్రామంలో ఆ పాఠశాలలో ఈ సంవత్సరం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి, ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ వచ్చే అకాడమీ ఇయర్ జూన్ లో పొందడానికి మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో చేరవలసిందిగా, వైశాఖాపూర్ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాసు, కళాశాల అధ్యాపకులు సి.కృష్ణయ్య, నవీన్ కుమార్ ఇవ్వడం జరిగింది. ఈ కళాశాలలో పనిచేసే మేమందరం మీ ఉన్నతికై, మీ భవిష్యత్ అందరి చదువుల అభివృద్ధికై, మేమందరం నిరంతరం పాటు పడతామని, క్రమశిక్షణ అంకితభావంతో కూడిన చదువును మీకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా బద్ధకం, వాయిదా వేయడం, తప్పించుకునే తత్వం, విద్యార్థులు విడనాడాలని తెలియజేశారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిరంతరం భవిష్యత్తు నిర్మాణం కోసం కష్టపడి చదవాలని, గొప్ప గొప్ప దేశభక్తి నాయకులను ప్రేరణగా తీసుకోవాలని, మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ కీర్తిశేషులు అబ్దుల్ కలాం ఆచరించిన ఆదర్శాలను ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని అక్కడే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు చేశారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సి ఈ సి, హెచ్ ఈ సి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం గ్రూపులు ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం మా కళాశాల నుండి ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు మంచి మార్కులతో రాణిస్తున్నారన్నారు. జిల్లా ఉన్నత పాఠశాల శాఖాపురం గజిటెడ్ హెచ్ఎం మల్లికార్జున మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు మనమందరం ప్రభుత్వ సెక్టార్‌లో పనిచేస్తున్నాం, కళాశాల అభివృద్ధికై ఖచ్చితంగా మేమంతా ఉపాధ్యాయులు అందరూ కూడా మీకు తోడ్పాటును అందిస్తామని, మా పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మీ కళాశాలలో కచ్చితంగా చేరుతారని, పేద బడుగు బలహీన వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభివృద్ధి మన అందరి ప్రధాన ధ్యేయం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య, ఇంగ్లీష్ అధ్యాపకుడు నవీన్ కుమార్, ఆ పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

మా కళాశాలలో చేరాలని పూల బొకేతో ఆహ్వానిస్తున్న అధ్యాపకులు

యూపిఎస్‌పై యుద్ధ భేరి పోస్టర్ ఆవిష్కరణ

మార్చి 2 న పాత పెన్షన్ కోసం చలో హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం

రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ

కొత్తకోట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకొస్తున్న యుపిఎస్ (యూనిఫైడ్ పెన్షన్ సిస్టం) ను వ్యతిరేకిస్తూ, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ మార్చి 2 న హైదరాబాద్‌లో నిర్వహించబోయే యుపిఎస్ పై యుద్ధభేరి ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ అన్నారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంగాపురం స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్ ఆధ్వర్యంలో యూ పిఎస్ యుద్ధబేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా తక్షణమే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుంచి తీసుకువస్తున్న యుపిఎస్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకూడదని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద యుపిఎస్ కు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం మార్చి 2 న నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి సాయి చందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మోహన్ బాబు, కొత్తకోట మండల సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేష్, ఇతర జిల్లా, మండల బాధ్యులు వెంకటరమణ, సురేష్ రెడ్డి, నరహరి, రమేష్, గోపాల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధ మండలాల వివిధ శాఖల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యుద్ధబేరి పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

ప్రామాణిక గుర్తింపు పొందిన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి

గద్వాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ప్రామాణికంగా గుర్తింపు పొందిన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెన్సిటైజేషన్ ,అవగాహన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా సంబంధిత రంగాలకు సంబంధించిన ప్రమాణాలను తెలుసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని పి.వి శ్రీకాంత్, డైరెక్టర్ హెడ్, డైరెక్టర్ తమ్మడి సుజాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రామాణిక ఉత్పత్తుల నాణ్యతా తనిఖీలు, మార్కెట్‌లోని నాసిరకం ఉత్పత్తులను నియంత్రించే చట్టాల గురించి జిల్లాలోని అధికారులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇండియన్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్, వారి సెక్టార్‌నిర్దిష్ట ప్రమాణాలు, సర్టిఫికేషన్ వివరాల గురించి అవగాహన కల్పించాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను మరింతగా అనుసరించి, నాణ్యమైన ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బిఐఎస్ యాప్ వినియోగదారులకు ఉత్పత్తుల ప్రమాణాలు, హాల్మార్క్, లైసెన్సు వివరాలు,రిజిస్ట్రేషన్ నంబర్లను సులభంగా తనిఖీ చేయగలుగుతుందని అన్నారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకోగలరని, అలాగే నాణ్యత లోపం లేదా దుర్వినియోగం గురించి ఫిర్యాదు చేయవచ్చువని తెలిపారు. బిఐఎస్ కేర్ యాప్ వినియోగదారుల హక్కులను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను అవగాహన పెంచడం, ఉత్పత్తుల ప్రామాణీకరణను అనుసరించడం, నాణ్యమైన ఉత్పత్తుల వినియోగం గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

విద్యార్థిని ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి భాగం..

సంఘటనలు జరగకుండా పోలీసులు పాఠశాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేం దిరబోయి పాఠశాలను సందర్శించి,విద్యార్థిమృతికి గల కారణాలు పాఠశా ల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. బాలిక కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాన్ని కల్పిస్తామని, ఆత్మహత్యకు గల కారణా లపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా.. రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, జనరల్ గురుకుల పాఠశాల, కళాశాల డిప్యూటీ సెక్రటరీ ప్రసాద్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున గౌడ్, బాలానగర్ ఎస్సై లెనిన్, రాజాపూర్ ఎస్సై రవి నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలిక తల్లిని ఓదారుస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

రోడ్డు వైడ్న

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో మార్పు అవసరం

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాలాది రామ్మోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

జడ్చర్ల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభలో మార్పు అవసరమని మహబూబ్‌నగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాలాది రామ్మోహన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్య పెద్దలు ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. సంఘం పటిష్టంగా మారాలంటే అది మార్పుతోనే సాధ్యమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు రాష్ట్ర మహాసభ అధ్యక్ష పదవి రానుండడం ఈ జిల్లా ఆర్యవైశ్యులు హర్షించదగ్గ పరిణామమన్నారు. మహాసభ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షునిగా పాలాది రామ్మోహన్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మిడిదొడ్డి శ్యాంసుందర్ రామ్మోహన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేడిశెట్టి రామకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్, వంగూరు మండల అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్ తదితరులున్నారు.

గణేష్ కుటుంబానికి అండగా బృంగి హాస్పిటల్

గణేష్ కుటుంబానికి రూ. 3.40 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తున్న యాజమాన్యం, సిబ్బంది

వెల్దండ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపూరి గణేష్ బృంగి హాస్పిటల్ హైదరాబాద్‌లో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తూ గత కొన్ని రోజుల క్రితం జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి శ్రీశైలంక్రాస్ రోడ్ వద్దచోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతి చెందిన శ్యాంపూరిగణేష్ కుటుంబాన్ని బృంగి హాస్పిటల్ యాజమాన్యం గురువారం పరామర్శించి ఓదార్చి అండగా మేమున్నామంటూ రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం, బృంగి హాస్పిటల్ మార్కెటింగ్ స్టాఫ్‌రూ. 90 వేలు అందజేశారు. భవిష్యత్తులో గణేష్ కుటుంబానికి బృంగిహాస్పిటల్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని వారుఈ సందర్భంగా గణేష్ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బృంగి హాస్పిటల్ యజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక మృతి చాలా బాధాకరం

◆ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

మృతుడు విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: బాలనగర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలనగర్‌లో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. హాస్టల్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు.. విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకునే వరకు సిబ్బంది ఏం పని చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులను కన్నబిడ్డలాగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలిక ఆరాధ్య మృతిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్లకు గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, నాగయ్య, ప్రసాద్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య తదితరులు ఉన్నారు.

పీయూ విద్యార్థుల ప్రతిభ

- సుద్దాల హనుమంతు సాంస్కృతిక కార్యక్రమాల్లో నాలుగు ప్రథమ బహుమతులు
- అభినందించిన పీయూ అధ్యాపక బృందం

బహుమతులు పొందిన విద్యార్థులు

మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఎం.ఏ తెలుగు విద్యార్థులు పాలమూరు జిల్లా స్థాయి సుద్దాల హనుమంతు సాంస్కృతిక కార్యక్రమాలలోఖిపాల్గొని నాలుగు ప్రథమ బహుమతులు వివిధ కేటగిరీలలో సాధించారు. కవి సమ్మేళనం, కోలాటం, జానపద పాటలు (బృంద గేయం), చిత్రలేఖనం మొదలగు పోటీలలో పాల్గొని ప్రథమ విజేతలుగా నిలిచి సుద్దాల అశోక్ తేజ చేత సన్మానం పొందారు. గురువారం సుద్దాల హనుమంతు జయంతి ఉత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ బాలుర జూనియర్ కళాశాలలో బెక్కం జనార్దన్, మధుసూదన్‌రెడ్డి సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. పాలమూరు విశ్వవిద్యాలయం విద్యార్థులను ప్రముఖ తెలంగాణ సుద్దాల అశోక్ తేజ గారు అభినందించడం జరిగింది. విద్యార్థులందరికీ పురస్కారాలు ప్రశంసా పత్రము మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి జి ఎన్ శ్రీనివాస్, రిజిస్టార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఓ ఎస్ డి టు విసి. డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి, యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యన్. చంద్రకిరణ్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నెమ్మికంటి సంధ్యారాణి, డా. మన్నెమోని కృష్ణయ్య నిర్వాహకులతో సన్మానం పొందారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ బి రవీందర్ గౌడ్ , డాక్టర్ జె. తిరుపతయ్య, పీయూ జేఏసీ చైర్మన్ బత్తిని రాము, నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా పాల్గొన్నారు.

బిఆర్ఎస్ యువ నాయకుడి జన్మదిన వేడుకలు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి శాలువాలతో శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ బిఆర్ఎస్ నాయకులు మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల శంకర్, మున్సిపాలిటీ కౌన్సర్లు ఎండి .అన్వర్ హుసేన్, ఎరుకలి మొగులప్ప, జగ్గాలి రాములు, బిఆర్ఎస్ నాయకులు సోంభూపాల్ గౌడ్, ఎండి మన్నాన్, సత్యఅంజి, రవి కుమార్, శివారెడ్డి, చందాపూర్ అశోక్ గౌడ్, ఎండి మైమూద్ కెటిఆర్ యువసేన ఇంఛార్జ్ ఎన్‌బి నాయుడు, బిహెచ్ రాజు, ఎలిగండ్ల బాలప్ప, ఆంజనేయులు, అంబ్రెష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్లు, మరమ్మతులకు 30 కోట్లు మంజూరు

◆ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారి కృషి అభినందనీయం ◆ మఖ్తల్ కాంగ్రెస్ నేతలు

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా డా. వాకిటి శ్రీహరి అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందులో భాగంగానే తాజాగా మఖ్తల్ నియోజకవర్గంలో నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం రూ. 30కోట్ల 73 లక్షల నిధులు మంజూరు చేయించారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో తాజాగా నూతన బీటీ రోడ్ల కోసం 15 కోట్లు, ఇతరచోట్ల రోడ్ల మరమ్మతుల కోసం 15 కోట్ల 73 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. నూతన బీటీ రోడ్ల వివరాల్లోకి వెళితే మాగనూరు మండల పరిధిలో మాగనూరు నుంచి అచ్చంపేట్ వరకు 4కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ.3 కోట్ల 80 లక్షలు, క్రిష్ణ మండల పరిధిలో క్రిష్ణ ఘాట్ నుంచి గుర్జాల్ గ్రామానికి 2కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 2 కోట్ల 40 లక్షలు, ఉట్కూర్ మండల పరిధిలో బిజ్వార్ నుంచి కొత్తపల్లి మీదుగా ధన్వాడకు 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి కోటి 90 లక్షలు, నర్వ మండల పరిధిలో నర్వ నుంచి జక్కన్న పల్లి గ్రామానికి 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 90 లక్షలు, అమర్ చింత మండల పరిధిలో చంద్రఘడ్ స్టేజి నుంచి నందిమల్ల వరకు 1.85 కిలోమీటర్ల నిర్మాణానికి కోటి 40 లక్షలు, జెడ్పిరోడ్డు నుంచి ధర్మాపూర్‌వరకు2.52 కిలోమీటర్ల బీటీరోడ్ నిర్మాణానికి 2 కోట్లు, ఆత్మకూరు మండల పరిధిలో వీర రాఘవపూర్ నుంచి పామపురం వరకు0.70కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి 60లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. మొత్తం నియోజవర్గ పరిధిలో 16.07 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక రోడ్ల మరమ్మత్తుల విషయానికొస్తే.. మక్తల్ మండల పరిధిలోని కాచ్ వార్ నుంచి ఎడివెల్లి గ్రామం వరకు 3.60 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు 2 కోట్ల 34 లక్షలు, ముష్టిపల్లి నుంచి అనుగొండ గ్రామం వరకు ఒక కిలోమీటర్ రోడ్ మరమ్మత్తు కోసం 65 లక్షలు, నర్వ మండల పరిధిలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి లంకాల మీదుగా నర్వ వరకు 7 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తు కోసం4కోట్ల 55 లక్షలు, మాగనూరు మండల పరిధిలో కొల్పూరు గ్రామంనుంచి ముడుమాల్ గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కోసం 2కోట్ల60 లక్షలు, అమరచింత మండలపరిధిలో నందిమల్ల నుంచి మిట్ట నందిమల్ల గ్రామం వరకు 6.80 కిలోమీటర్ల రోడ్డు మనమ్మత్తు కోసం 4కోట్ల 42 లక్షలు, ఆత్మకూరు మండల పరిధిలోని పిడబ్ల్యుడి రోడ్డు నుంచి మేడిపల్లి వరకు 1.80 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు కోసం కోటి 17లక్షలు మంజూరయ్యాయని... మొత్తంగా నియోజవర్గ పరిధిలో 24.20 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతుల కోసం 15 కోట్ల 73 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. మొత్తం మీద మఖ్తల్ నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా అన్ని మండలాల్లో నూతన బీటీ రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం 30కోట్ల 73లక్షల రూపాయలను ఎమ్మెల్యే డాక్టర్‌వాకిటి శ్రీహరిగారు మంజూరు చేయించారని, కేవలం ఏడాదిలోనే నియోజవర్గంలో రహదారుల కోసం దాదాపు 100 కోట్ల వరకు నిధులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరికి దక్కుతుందని అన్నారు. గతంలో రహదారుల కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఎప్పుడుమంజూరు కాలేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలన్నదే ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ధ్యేయమని, పదవి కాలం పూర్తయ్యేలోపుప్రతి గ్రామానికి బిటి రోడ్డు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అది నెరవేర్చేదిశగా డా. వాకిటి శ్రీహరి చేపడుతున్న కృషి అభినందనీయమని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండలాధ్యక్షుడు గణేష్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, శాలం, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, నేతలు నూరుద్దిన్, శంషుద్దీన్, అస్మొద్దీన్, బోయ నరసింహ, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవాబ్‌పేట, ఫిబ్రవరి6 ప్రభాతవవార్త: ఈనెల 10వ తారీఖున జరగబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్క రించుకొని నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. శ్రావణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ మండలాధికారుల ఆధ్వర్యంలో మండ లంలోని అంగన్వాడీ టీచర్లకు కార్యక్రమం గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. డా. ప్రవీణ్ మండల అధికారులు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడిఓ జయరాం నాయక్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారాఎనిమియా ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమానికి అందరూ సహకరించి దిగ్విజయం చేయాలని సూచించారు. కార్య క్రమానికి అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. మండలంలో దాదాపు 1నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లల సంఖ్య 12182 ఉన్నారని తెలియజేశారు. ఈనెల 10వ తారీఖున అందరికీ ఈ ఆల్బెండజోల్ నులి పురుగుల నివారణ మాత్రఅందించడం జరుగుతుందని ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఈనెల 17వ తారీఖున మ్యాప్ అప్‌డేట్ గా పరిగణిస్తూ వాళ్లందరికీ టాబ్లెట్లు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడిన మాకు సమాచారం అందించాలని తెలియజేశారు.

సీఎంఆర్ డెలివరీ తక్షణమే పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

గద్వాల ఫిబ్రవరి6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించిన సిఎంఆర్ డెలివరీని వెంటనే పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, కంజ్యూమర్ అఫైర్స్, ఫుడ్ సివిల్ సప్లైస్ కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లైస్ డి.ఎస్.చౌహాన్, అధికారులకు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో సిఎంఆర్ డెలివరీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, డిఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024-25 కు సంబంధించి, సి.ఎం.ఆర్ రైస్ డెలివరీలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీలను బ్యాంకు మేనేజర్‌లతో మాట్లాడి త్వరగా తెప్పించుకోవాలన్నారు. క్వాలిటీ గల సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయించుకోవాలని సూచించారు. రబీ 2024-25 పంటకు సంబంధించి, అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు వంటి ప్రాథమిక వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలనలో తెలంగాణ అస్తవ్యస్తం

◆ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి

మాట్లాడుతున్న గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి

అయిజ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ముగిసిన ఎలాంటి అభివృద్ధి నోచుకోక రాష్ట్రన్ని అస్తవ్యస్థం చేశారని బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్నా రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి సీటులో కూర్చునే అర్హత లేనే లేదని తక్షణమే పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. రైతురుణమాఫీ ఇప్పటివరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళల వద్దకుకాంగ్రెస్ నేతలు వెళితే వారే ఈ మోసగాళ్లకు గుణపాఠం చెప్తారన్నారు. డిసెంబర్ 7న మొదలయిన మోసపూరిత పాలన నయవంచక కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అరాచక పాలనతో ఈ సంవత్సర కాలంలో తెలంగాణ ప్రజలు ఎన్నో నష్టపోయారన్నారు కులగణన సర్వే పెరు చెప్పి 6 గ్యారెంటీలపై కాలయాపన దేనిపై కూడా స్పష్టత ఇవ్వకుండా దాటవేత ధోరణి చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. సంవత్సర కాలం గడుపుతున్న స్థానికసంస్థల ఎన్నికలు పూర్తి అయిపోతే మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు మంగళం పాడే ఆలోచన చేస్తున్నట్టుంది. మీరు ఆరు గ్యారెంటీలను అన్ని అమలు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని లేకపోతే ఆరు గ్యారెంటీ అమలు పై ప్రజా క్షేత్రంలో బీజేపీతరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. 2025లో ఈ మీకు పతనం మొదలవుతుందని 2027 జమిలి ఎన్నికలు రావడం ఖాయమని దేశ వ్యాప్తంగా కేంద్రంలో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ దేశ సమగ్రతకు బీజేపీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె.స్నిగ్ధారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు, లక్ష్మన్ గౌడ్, లడ్డు, రాజు, కృష్ణం రాజు, పట్టణ అధ్యక్షుడు భగత్ రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు10వ తరగతి పరీక్షలు కీలకం

-మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు

విద్యార్థులకు సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి జీవితంలో 10 తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెనేపల్లి రమణారావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్దముదునురు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల కోరిక మేరకు నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెనేపల్లి రమణారావు విద్యార్థులకు ఉచితంగా బోర్డు ఎగ్జామ్ సన్నద్ధత కొరకు వారికి రూ.15వేలు విలువ చేసే సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా మంచి సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. మంచి మార్కులు సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ స్వామి, సురభి, శ్రీకాంత్ రావు, ఉప సర్పంచ్ భగవంతు గౌడ్, వెనేపల్లీ గోపాల్ రావు, పులి ఈశ్వర్, కొత్త భరత్ కుమార్, మాధవ్, కోదండం, బోయ రాముడు, లగిషెట్టి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో, మండల పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శంకుస్థాపన చేయనున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. శుక్రవారం ఉదయం పది గంటలకు ఎమ్మెల్యే జీఎంఆర్‌మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు శేరుపల్లి(బి), ఐదో వార్డు అమిస్తాపూర్‌లో బీటీ రోడ్డు, తొమ్మిదో వార్డు బీసీ కాలనీలో బీటీ రోడ్డు, పదోవార్డులోని మిని ట్యాంక్‌బండ్ వద్ద మున్సిపాలిటీకి సంబంధించి కొత్త ట్రాక్టర్లను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు మండలంలోని పోతులమడుగు, కరివెన, కొత్తమొల్గర, మద్దిగట్ల గ్రామాలలో జరిగే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేస్తున్నట్లు లిక్కినవీన్‌గౌడ్, కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. పట్టణ పరిధిలోని ఆయా వార్డులు, మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లిక్కి నవీన్‌గౌడ్, కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు.

దాయాదుల ఘర్షణలో వ్యక్తి మృతి

మృతుడు పోతురాజు కాశన్న(ఫైల్ ఫోటో)

భూత్పూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: భూతగాదాలో దాయాదుల ఘర్షణలో వ్యక్తి మృతి చెందిన ఘటన భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు గోప్లపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్ర శేఖర్ కథనం ప్రకారం గోప్లాపూర్‌కు పోతురాజు కాశన్న(61)కు ఆయన దాయాదులైన పోతురాజు రాములు, పోతురాజు రాజారామ్, పోతురాజు యాదయ్యల మధ్య భూమి విషయంలో గత కొంత కాలంగా తగాదాలు ఉండేవి. ఈ నెల 3వ తేది రాత్రి ఎనిమిది గంటల సమయంలో పోతురాజు కాశన్నతో పోతురాజు రాజారామ్, పోతురాజు రాములు ఘర్షణకు దిగారు. కాశన్నను పోతురాజు రాజారామ్ బలంగా నెట్టగా కాశన్న సీసీ రొడ్డుపై కిందపడిపోగా అతని తల వెనకభాగం, వెన్నుభాగం, కణత భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. తీవ్రగాయాల పాలైన కాశన్నను వెంటనే జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడని, మృతుడి కుమారుడు పోతురాజు నర్సింములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

ఎస్సైని సన్మానించిన ఆర్టిఐ కమిటీ సభ్యులు

ఎస్సైను సన్మానిస్తున్న దృశ్యం

మద్దూర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలానికి నూతన ఎస్సైగా విచ్చేసిన ఎస్సై విజయ్ కుమార్‌ను ఆర్టిఐ కమిటీ సభ్యులు గురువారం రోజు పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా ఎస్సైని సన్మానించారు. మద్దూరు మండలంలో ఎటువంటి సమస్యలు వచ్చిన ఎస్ఐ దృష్టికి తీసుకురావాలని ఆర్.టి.ఐ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి డబ్బా రాము ఉపాధ్యక్షులు మురళి మండల ప్రజలను కోరారు.

రేపు ఎవీఎస్‌లో ఉద్యోగ మేళా

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి వద్ద ఎంవీఎస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శ్రీ కార్తీకేయ సెక్యూరిటీ సర్వీసెస్ సహకారంతో శనివారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతీ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఇంటర్, డిగ్రీ పాసైన 18 నుంచి 30సంవత్సరాల వయస్సుగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో ఫిబ్రవరి 8న ఉదయం 10గంటలకు సెమినార్ హాల్లో అభ్యర్థులు హాజరుకావాలని కోరారు. అన్ని రకాల సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్‌తో ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలుతీసుకురవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు రూ. 15 వేల జీతంతోపాటు ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తారని మహిళా అభ్యర్థులకు మాత్రమే ఉద్యోగ మేళాకు హాజరుకావాలని ప్లేస్‌మెంట్ కో ఆర్డినేటర్ జి ఆర

హెల్మెట్ ఉంటే బతికేవారేమో..



- ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టిన బైక్
- తలకు బలమైన గాయాలవడంతో ఇద్దరు యువకుల మృత్యువాత
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన

మృతి చెందిన యువకులు శశాంక్, జ్ఞానేశ్వర్ (ఫైల్)

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో న్యూ టౌన్ ప్రాంతంలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. ఆగిఉన్న డీసీఎంను వేగంగా బైక్ ఢీకొట్టడంతో బైక్ ఉన్న ఇద్దరు అక్కడికక్కడే తనువు చాలించారు. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేట కు చెందిన శశాంక్(19) బీఎస్సీ రేడియాలజీ మొదటి సంవత్సరం, నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ (19) బీఎస్సీ రెస్పిరేటరీ కోర్సులు మహబూబ్‌గర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్నారు. గురువారం తెల్లవారుజామున ఇద్దరు కలిసి మోటార్ బైక్ పై వేగంగా వెళ్తూ న్యూటౌన్‌లో ఆగిఉన్న డీసీఎంను ఢీకొట్టారు. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందినట్లు టూటౌన్ సీఐ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జనరల్ ప్రధాన దవాఖానకు తరలించారు. అయితే తలకు బలమైన గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోయారని హెల్మెట్ ఉంటే బతికే వారని సంఘటనను చూసిన వారు చెబుతున్నారు. వేగంగా వచ్చి డీసీఎంను ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని గమనించిన స్థానికులు పేర్కొన్నారు. అతివేగం హెల్మెట్ లేకపోవడమే ప్రమాదానికి ప్రధాన కారణమని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పోలీసులు చెబుతున్నారు. హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పేదని అభిప్రాయ పడుతున్నారు.

రహదారులకు మహర్దశ

- రోడ్డు, డ్రైనేజీలకు రూ.12.50 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తున్నది. మౌలిక వసతల కల్పన, విద్యా, వైద్యానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా విద్యకు సంబంధించి ఇప్పటికే రాష్ట్రంలోనే ఓ ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు అంతే స్థాయిలో ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తాజాగా 264 సీసీరోడ్లు,బీటీ రోడ్లు, డ్రైనేజ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ.12 కోట్ల 50 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని, మహబూబ్‌నగర్ మండలంలోని గ్రామాలు, హన్వాడ మండలంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.పల్లెలకు కొత్త రహదారులు ఎన్నో ఏళ్లుగా రహదారి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలకు సిసిరోడ్లు మంజూరు చేసినఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ అనే లక్ష్యంతో తాను ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కోటి మందికి ట్యాక్స్ ఫ్రీ..

- కేంద్రం బడ్జెట్ పేదల బడ్జెట్
- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌రెడ్డి

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఏటా రూ.12లక్షల వరకు ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం వల్ల గత 25,30 ఏండ్ల నుండి ఏటేటా ట్యాక్స్ చెల్లించే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు కోటిమంది టాక్స్ పరిధినుండి శాశ్వతంగా బయట పడేసిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భారతీయజనతా పార్టి శ్రేణులు పెద్దసంఖ్యలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి ప్రజోపయోగమైన అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెటట్టనందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం పుష్పాభిషేకం చేశారు.ఈసందర్భంగా కేంద్రబడ్జెట్ ద్వారా పొందనున్న ప్రయోజనాలను పేర్కొంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్, పేద మధ్యతరగతి సంక్షేమ బడ్జెట్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ దొడ్ల రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోల్దాస్ రాము, రాష్ట్ర ఒబిసి నాయకులు మల్లెకేడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చెవ్వ ప్రమోద్ కుమార్, బొట్టు లక్ష్మయ్య, బొట్టు శీను, సైదులు, రాజేశ్వర్‌రెడ్డి, మంతటి బాలస్వామి, సత్యనారాయణ,గణేష్, పాస్తాం పెద్దబాబు, కృష్ణ, మనివర్ధ, మేరీ ఆంజనేయులు, చందు, బలిజ శేఖర్, యాదగిరిరావు, శోభన్, గిరి, రేణుక, శీను, మల్లేష్, తిరుపతయ్య, అడ్వకేట్ జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన కేశవాపూర్

కోయిలకొండ,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని కేశవాపూర్ గ్రామం గురువారం శివ నామస్మరణతో మారుమోగిపోయింది. గ్రామంలో జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమాన్ని గ్రామ శివ స్వాములు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల శివస్వాముల గురుస్వామి కానాయపల్లి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మహా పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివలింగాన్ని అలంకారప్రాయంగా తీర్చిదిద్ది నైవేద్యం, అభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను గావించారు. కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి మండలంలోని శివస్వాములతో పాటు ఇతర మండలాల నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో హాజరై పడి పూజలో పాల్గొన్నారు. శివనామస్మరణతో భజన సంకీర్తనలు చేస్తూ ఆడిపాడ డంతో ఆప్రాంతమంతా శివనామస్మరణతో హోరెత్తిపోయింది.మహా పడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చంద్రశేఖర్, రవికుమార్, నర్వ రమేష్, పి రాజు, నాగరాజు, శివ స్వాములు రాము నాయక్, పాండురంగయ్య, సద్దలి మల్లేష్, కొడవండ్ల బాలరాజ్, భీమయ్య, గొల్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహా పడిపూజలో శివ స్వాములు

దుమ్ముతో వాహనదారుల నరకయాతన

◆ వాటర్‌తో తడి చేయకుండా నిర్లక్ష్యంగా రోడ్డు పనులు ◆ ముందు ఏ వాహనం వస్తుందో కూడా కనిపించలేనంత దుమ్ము

రోడ్డుపై దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు

నవాబుపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: నవాబు మండల కేంద్రం నుంచి లోకిరేవు, చెన్నైవెల్లి వెళ్లే దారిలో రోడ్డు విస్తరణ పనులువాటర్ ట్యాంకులతో వాటర్ రోడ్డుపై తడి చేస్తూ చల్లకుండా నిర్లక్ష్యంగా రోడ్డు పనులు దుమ్ములో కొనసాగిస్తున్నారు. వాహనదార్లకు ముందు ఏ వాహనాలు వస్తున్నాయో కూడా తెలియనంత దుమ్ముతో ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకొని ప్రయాణికులు ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డు పనులు సాగించే నిర్వాహకులు కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్డుపై వేసిన దుమ్ముతో భారీ వాహనాలు నడుపుతుండటంతో మంచు కమ్మినట్టు పెద్ద ఎత్తున దుమ్ము రావడంతో దుమ్ము కళ్ళల్లో పడి, ముందు వెనక చుట్టుపక్కల కూడా ఏ వాహనం వస్తుందో కూడా తెలియనంత పొగ దుమ్ముతో అల్లుకుని కనిపిస్తున్న దృశ్యం లోకిరేవు, లింగంపల్లి నుండి చెన్నవెల్లి వెళ్లే దారిలో కనిపిస్తుంది. అటుగా వెళ్లే వాహనదారులకు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ నిర్వాహకులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్డు వెడల్పు విస్తరణ అధికారులు స్పందించి వాహనదారులకు ఇబ్బందికి కలగకుండా ప్రత్యామ్నయం ఆలోచించాలని కోరుతున్నారు.

మహిళలకు అండగా భరోసా కేంద్రం

■ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

భరోసా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : సమాజంలో వేధింపులకు గురైన అమ్మాయిలు, మహిళలు న్యాయం కొరకు ఎక్కడికి వెళ్ళాలి. ఎవరిని సంప్రదించాలనే సందిగ్ధం లేకుండా భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న భరోసా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భరోసా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు అమ్మాయిలు లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు, గృహ హింసకు గురి అయితే భరోసా 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్, 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ సత్వర న్యాయం, ఆర్థిక,విద్యా సహకారాలుఅందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. భరోసా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలు ఉంటారని, పోలీస్ శాఖ, న్యాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. భరోసాలో 43 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు.2024 సంవత్సరంలో జిల్లాలో 11బాల్య వివాహాల కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఎవరైనా బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా బాల్య వివాహంలో భాగస్వాములైనవారిని సైతం ఉపేక్షించబోమని చెప్పారు. సంవత్సర కాలంలో అమ్మాయిలు, మహిళలకు అండగా ఉండి మంచి భరోసా కల్పించినందుకు భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు.మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బాధిత అమ్మాయిలకు, మహిళలకు వైద్య పరంగా, న్యాయ సేవా పరంగా, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి కొంత ఆర్థిక సహాయం చేస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కొనియాడారు.సంవత్సర కాలములోమంచి ఫలితాలు సాధించినందుకు సిబ్బందిని అభినందించారు. బాధిత అమ్మాయిలు, మహిళలకు అండగా ఉంటూ వారిలో నమ్మకాన్ని కల్పించి తిరిగి తన దైనందిన జీవన శైలిలో జీవించే విధంగా భరోసా కేంద్రం పని చేస్తుందన్నారు.అంతే కాకుండా భరోసా కేంద్రంసిబ్బంది. విద్యాలయాలకు వెళ్లి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల పై అమ్మాయిలకు అవగాహన కల్పించడం,బాధితులు మానసిక క్షోభకు గురి కాకుండా ధైర్యంగా ముందుకు వచ్చి కేసులు పెట్టే విధంగా వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుఅవ్వాలని కోరారు. అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి అయిదు మంది బాధితులకు 36 వేల రూపాయలఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ మేట్లకు సెమిస్కిల్ మస్టర్ ఇవ్వాలి

ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులనైనా భర్తీ చేయాలి : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నందిపేట భాస్కర్

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

తెలకపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సీనియర్ మేట్లకు సెమిస్కిల్ మస్టర్ నైన ఇవ్వాలి లేదా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులైనా భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సీనియర్ మెట్ల సమావేశానికి హాజరైన సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామపంచాయతీలు మరియు పాత గ్రామపంచాయతిలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల స్థానంలో గత ఆరేడు సంవత్సరాల నుంచి ఆయా గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగులు, సీనియర్ మేట్లగా పనిచేస్తూరని అన్నారు. కొత్త గ్రామపంచాయతీలో పని చేయిస్తున్న సీనియర్ మేట్లకు నాటి నుంచి నేటి వరకు వేతనము లేక మరియు ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తింపు ఇవ్వకుండా వీరికి కనీస వసతులు కూడా కల్పించడం లేదని కూలితో పాటుగా వందరోజుల మస్టరు ఇస్తారు తప్ప, 100 రోజుల పని దినాలు ముగిసిన తర్వాత కూడా పనులు మాత్రం సంవత్సరం పొడవునా కూలీలకు పనులు కల్పించాలని వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఇది ఎలా సాధ్యమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వము సీనియర్ మెట్ల జీవితాలతో చెలగాటమాడడం ఇది ఎంతవరకు సమంజసమని అని విమర్శించారు. కాబట్టి సీనియర్ మేట్లకు సపరేటు (సెమీస్కిల్డ్) మస్టర్ అయినా ఇవ్వాలి. లేదా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులైన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నెల సరి వేతనంతో పాటు సెల్ ఫోన్ రీఛార్జి పని ప్రదేశానికి వెళ్లడానికి ద్విచక్ర వాహనం పెట్రోల్ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించి అమలు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు కల్పించుకొని తొందరగా అమలు పరచకపోతే జిల్లావ్యాప్తంగా ఉన్న సీనియర్ మేట్లను సమీకరించివర్క్ డన్‌చేయించి మండల కేంద్రాల్లో ధర్నాలు కలెక్టరేట్ ముట్టడికి పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ల సంఘం మండల అధ్యక్షులు చెన్నరాయుడు, ఉపాధ్యక్షులు పరశురాం, సహాయ కార్యదర్శి అర్చన, సంఘం సభ్యులు బాలస్వామి, దశరథం తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్షను విజయవంతం చేద్దాం

■ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పుదాం..

■ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త: మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన, ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుదామని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్‌లు పేర్కొన్నారు. ఈనెల 13 ఆమనగల్ పట్టణంలో నిర్వహించే రైతు దీక్షను విజయవంతం చేద్దామని వారు పిలుపునిచ్చారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా ఎజెండా అంశాలపై నియోజకవర్గంలోని 7మండలాల, రెండు పురపాలక సంఘం పరిధిలో నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతుదీక్ష విజయవంతం చేయడానికి సన్నాహాక సమావేశం నిర్వహించామన్నారు.ఈ రైతులకు మద్దతుగా నిర్వహించే రైతు దీక్షకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పాల్గొంటారని తెలిపారు. దాని కోసం గ్రామ స్థాయినుంచి ప్రతి మండలం,పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, రైతులు పాల్గొనే విధంగా ప్రతి ఒక్కరు పని చెయ్యాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేదని, అనుబంధంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేని 420 ప్రభుత్వం అని అన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ప్రజలకు ఒరిగింది ఎమీ లేదని, ప్రజా వ్యతిరేక, కక్ష్య పూరిత ప్రభుత్వానికి బుద్ధిచెప్పుదాం, గద్దె దించేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఆమనగల్‌లో నిర్వహించే రైతు దీక్ష రైతులకు, కార్యకర్తలకు మేము ఉన్నామని మనోధైర్యం కల్పించడం కోసం,మా మధ్య ఎలాంటి వర్గాలు లేవని,ప్రజలను మోసం చేసిఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి రాష్ట్ర నుంచి కేంద్ర వరకు తగిన విధంగా బుద్ధి చెప్పుదాం, కలిసి పనిచేసి స్థానిక సంస్థల,కల్వకుర్తి నియోజక వర్గంలో తిరిగి గులాబీ రంగు జెండా, కేసిఆర్ పాలన వచ్చే వరకు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, కల్వకుర్తి వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, వెల్దండ మాజీ జిల్లా పరిషత్ సభ్యురాలు విజితరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మధు, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుని ఆశీర్వదించిన మాజీ మంత్రి

నూతన వధువును ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు ఫిబ్రవరి6 ప్రభాతవార్త: పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో పత్రిక విలేఖరి అయిన మిద్దె రాములు కుమార్తె మనీషా వివాహ వేడుక రేపు అనగా శుక్రవారం ఉండగా నేడు కాబోయే వధువుని ఆశీర్వదించి ,అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కర్రె స్వామి, పెద్దింటి వెంకటేష్, వేణురెడ్డి, జగన్నాధం నాయుడు, మేకల యల్లయ్య, సాయి సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, జూదం వెంకటేష్, మొగులన్న, వీరస్వామి, కావలి వెంకటస్వామి, గుడిసె వేణు, వసంత్ కర్ణాకర్ చెంద్రాయుడు బిసన్న, లక్ష్మణ్ గ్రామ నాయకులు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ టు అరుణాచలం

▶▶ తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త

▶▶ రెండు రోజుల టూర్ ప్యాకేజీ ప్రకటించిన ఆర్టీసీ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఫిబ్రవరి 11న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షి ణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని మహబూబ్‌నగర్ డిపో నుంచి నడపాలని నిర్ణయించింది. సర్వీసు నంబర్ 94443 గల ఈ బస్సు ఫిబ్రవరి 10న రాత్రి 7.00 గంటలకు మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి బయలుదేరనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం,వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరంఫిబ్రవరి 11న సాయంకాలం 06.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షి ణ పూర్తయిన తర్వాత ఫిబ్రవరి 12వ తేదీమధ్యాహ్నం 2 గంటలకు తిరిగి బయలుదేరి ఫిబ్రవరి 13న ఉదయము మహబూబ్‌నగర్ చేరుకుంటుంది. ఇందుకుగానూ అరుణాచల గిరిప్రదర్శనను టూర్ ప్యాకేజీ లాగా టీఎస్ఆర్టీసీ అందిస్తోందని ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ.3600గా సంస్థ నిర్ణయించిందని మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్సు మరియు టోలు టాక్సులు కలుపుకొని మూడు దేవస్థానము లు కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షి ణకు భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సునుటీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది.ఈ సదుపాయాన్ని భక్తులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ టూర్ ప్యాకే జీని సంస్థ అధికారిక వెబ్ సైట్‌లో ముందస్తు రిజర్వేషన్ చేసు కోవచ్చని వెల్లడించారు. సమీప టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని, టూర్ ప్యాకేజీకిసంబందించిన పూర్తి సమాచారం కోసం 995922 6286,9441162588 ఫోన్ నంబర్లను సంప్రదిం చాలని ఆర్ఎం సూచించారు.

ఇరిగేషన్ కార్యాలయం..

ఉన్నట్టా..లేనట్టా..!?

◆ఎప్పుడూ తాళమే దర్శనం..
◆గేటు తీయరు.. కార్యాలయం తెరువరు..
◆నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ అధికారుల తీరు..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: ఇరిగేషన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు ఎవరు చూస్తారు.. ఎవరు పట్టించుకుంటారులే అనుకున్నారేమో తెలియదు కానీ రోజుల తరబడి కార్యాలయానికి తాళం వేసి ఎంచక్కా విధులకు డుమ్మా కొట్టి కాలం గడిపేస్తున్నట్టున్నారు..ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం హాజరై ప్రజల సౌకర్యార్థం పనిచేయాల్సిన వారే రోజుల తరబడి విధులకు హాజరు కాకుండా వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారుల జాడలు అస్సలే కానరావడం లేదని స్థానికులు చెబుతున్నారు.మండల స్థాయిలో ఎఇ,డీఈ, లు పూర్తి స్థాయిలో పర్యవేక్షించి చెరువుల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాల్సి ఉండగా కాలయాపన చేస్తూ,సమయాన్ని వృధా చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తీరా వర్షాకాలం రాగానే చెరువుల మరమ్మతులకు పనులు చేయిస్తామని చేతులు దులుపుకుంటారు.కనీసం ఇరిగేషన్ కార్యాలయంలో తమ గోడును వినిపిద్దామని వెళితే అక్కడ ఒక్క అధికారి కూడా ఉండరు. దీంతో అస్సలు ఇరిగేషన్ అధికారులు ఉన్నట్టా...లేనట్లా అన్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమయానికి విధులలో హాజరు కానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డివిజన్ 1సబ్ డివిజన్ 2,4కు సంబంధించిన కార్యాలయం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్నది. ప్రాజెక్టుకు సంబంధించిన వ్యవహారాలు, మరమ్మతులు, నీటిపారుదల, మైనర్ మేజర్ ఇరిగేషన్‌ఆయకట్టు అభివృద్ధిని చూసుకోవడానికి కేటాయించిన కార్యాలయంలో అధికారులే లేకుంటే ఎవరు ఉన్నారో ఎవరు ఉంటారో కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చెరువుల్లో మరమ్మతు పనులను దేవుడెరుగు,కనీసం సక్రమంగా విధులకు హాజరు కాకపోవడంతో అధికారుల పనితీరుపై మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెరువులకుంటలో సమస్యలను పరిష్కరించకపోగా వారి రాకపోకలు చుట్టపు చూపు లాగానే మారిపోతూ నెలనెలా జీతాలు సైతం తీసుకుంటూ తమ తమ విధులను మమ అనిపించుకుంటూ మండల ప్రజలను పరేషాన్‌లో పడేస్తున్న అధికారుల తీరు వర్ణనాతీతం. నిర్లక్ష్యంగా విధులు వ్యవహరిస్తున్న అధికారులపై కలెక్టర్ సారు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.